

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 23 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20




## కాంగ్రెస్‌తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

ఏజెన్సీ ప్రాంత వాసుల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**కొత్తగూడ,అక్టోబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య):** కాంగ్రెస్ తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. కొత్తగూడ మండలంలోని కొమరం భీమ్ జయంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మంత్ర సీతక్క మాట్లాడుతూ ఎన్నో మిగతా 2లో..

## 8 జోన్ లు, 31 సెక్టార్లుగా మేడారం మహాజాతర

ఏర్పాట్లపై గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి సమీక్ష

150 కోట్ల సివిల్ నాన్ సివిల్ పనుల పురోగతిపై సమీక్ష

12 వేల పోలీస్ సిబ్బంది నియామకం

ఆరు లక్షల వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు



5 లో

## కార్తీక మాసోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



5 లో

## కాకతీయుల కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం రామప్ప

7 లో



## విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థులు

మద్దతు ఇచ్చిన డి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘ నేతలు

విద్యార్థులకు మద్దతు ఇచ్చి ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ ,శివ వర్మ



5 లో






## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## సివి ఆనందును కలిసిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సివి ఆనంద్ ఐపీఎస్ ను బుధవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సి వి ఆనంద్ ఐపీఎస్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందున మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ తెలిపారు.

## మహా రుద్రయాగ మహోత్సవానికి హాజరుకావాలని

## కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వానం



పరకాల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమశ్వర స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 03న నిర్వహించే కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవానికి రావాలని కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు , ఆలయ కమిటీ డైరెక్టర్ తోట రవి , మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్ , మహా రుద్రయాగ సమితి కన్వీనర్ గందె రవి , సమితి సభ్యులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ను కుడా కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# కాంగ్రెస్ తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి





మొదటి పేజీ తరువాయి..

ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ మండల అభివృద్ధి కోసంమైలారం తండ క్రాస్ రోడ్డు నుండి కొత్తగూడ బైపాస్ వరకు అభివృద్ధి కోసం సెంట్రల్ లైటింగ్ నాలుగు లైన్ల రోడ్డు 12 కోట్లతో మంజూరు చేశారు.

### ఏజెన్సీ ప్రాంత వాసుల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం

ఏజెన్సీ ప్రాంత వాసుల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని సదుద్దేశంతో 13. 50 కోట్లతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించడం కోసం కార్యక్రమం చేపట్టడం జరిగింది. పోగుళ్ల పల్లి గ్రామంలో ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. గుండం తిమ్మాపురం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ ఉజిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ త్సల్ టోప్పో, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్,జిల్లా, మండల అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు

### ఆలయంలో నెల రోజులపాటు కార్తీక మాస పూజలు

### నవంబర్ 5న ఆలయంలో దీపోత్సవం

### కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



గణపురం రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 22 బుధవారం నుండి , నవంబర్ 20వ తేదీ వరకు ఆలయంలో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కార్తీకమాసం నెలరోజులపాటు సాయంత్రం కార్తీక పురాణం హనుమాన్ చాలీసా పఠనం జరుగుతుంది. అదేవిధంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5న కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో మట్టి



ప్రమిదలతో 21 వేల దీపాలను ఏర్పాటు చేయనున్నారు. దీపోత్సవానికి నూనెను అందజేసే భక్తులు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సెల్ నెంబర్ 91005 12458 ను సంప్రదించాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. నెల రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపేశ్వర స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి



చేసింది.



## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

# బుర్ర రమేష్ ఇంట్లో అగ్నిప్రమాదం

**పూర్తిస్థాయిలో దగ్ధమైన విలువైన వస్తువులు**

**25 లక్షల ఆస్తి నష్టం**

**రమేష్ ను పరామర్శించిన**


**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**





భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: భూపాలపల్లి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఇంట్లో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది. హైదరాబాదులోని నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ జాగిర్ బంగ్లాగూడ లో అపార్ట్మెంట్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్నిప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదంలో సుమారు10 తులాల బంగారం, రెండు ఎసిలు,2 లక్షల నగదు, మూడు లాప్ టాప్ లో , టీవీ ,ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, 2 ఫోన్లు ఫర్నిచర్ ,వంట సామాగ్రి, బెడ్స్ అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. సుమారు 25 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని రమేష్ తెలిపారు.హైదరాబాద్ నర్సింగ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డిలు పరామర్శించి, అగ్ని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**రెవిన్యూ కార్యాలయంలో**

**అన్ని గ్రామాల జిపిఓలతో సమావేశం**

**తొర్రూర్ తహశీల్దార్ శ్రీనివాస్**

తొర్రూర్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించుటకు రెవిన్యూ సిబ్బంది కృషి చేయాలని తొర్రూర్ తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో అన్ని గ్రామాల జిపిఓలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మండలం లోని వివిధ గ్రామాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరిస్తూ వచ్చిన





బాధితులను మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలన్నారు. భూ వివాదాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు వెతికి ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా సమస్యలున్న ప్రజలను పలుమార్లు ఆఫీస్ చుట్టూ తిప్పుకోకుండా సిబ్బంది పనిచేయాలన్నారు. సమస్యల పట్ల ఎవరైనా అలసత్వం వహించినట్లు తన దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, నరసయ్య ఆర్ ఐ నజీముద్దీన్, వివిధ గ్రామాల జిపిఓలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ వ్యవస్థ అంటేనే నమ్మకం

**సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు**

**జిల్లా ఎస్పీని అభినందించి ఘనంగా సన్మానం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): పోలీస్ వ్యవస్థ అంటేనే నమ్మకమని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీం సభ్యులు కలిసి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ దేశ సరిహద్దులో సైనికులు ఎంత ముఖ్యమో దేశంలో పోలీసు వ్యవస్థ అంతే అవసరం దానికి అనుగుణంగా రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీ శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే యూరియా సమస్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడం, వరదల సమయంలో 18 మండలాల ఎస్సైలను సిఐలను డీఎస్పీలను అలర్ట్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడడం, డ్రగ్స్ విషయంలో చేస్తున్న సేవలకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని అభినందించి, సన్మానించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక ధర్మేశ్వరరావు. జాయింట్ సెక్రెటరీ గండి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకోవడం సంతృప్తినిస్తుంది

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి,అక్టోబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): పేద ప్రజలను ఆదుకోవడం సంతృప్తినిస్తుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలం లోని కేశవ పురం గ్రామంలో చిలుముల ఎల్లయ్య,తాటి కనకలక్ష్మీ,కొత్తూరు గ్రామంలో బీమని బుట్టయ్య,కంధికట్ల కిష్టయ్య ఇటివల అనారోగ్యలతో మరణించగా విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అంది ంచారు .అనంతరం మైలారం గ్రామంలో కోల రాజు కుమారునికి ఇటీవల గుండె ఆపరేషన్ అవ్వగా,వివిధ అనారోగ్యాలతో బాధ పడుతున్న గాడిపెల్లి మైబా,చిర్ర ఎల్లమ్మ లను పరామర్శించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడమె తమ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని ఈ ఫౌండేషన్ ద్వారా .నిరుపేదలకు ఎల్లపుడూ అండగా ఉంటూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గారే నర్సయ్య, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి,గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళ కార్తీక దీపోత్సవానికి


## నూనె క్యాన్ల వితరణ



గణపురం,రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5న కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే దీపోత్సవానికి కార్తీక మాస ప్రారంభం తొలిరోజు బుధవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మచ్చిక శంకరయ్య గౌడ్ కోమల దంపతులు వారి కుమారులైన అజయ్ కుమార్, అమల, కిరణ్ కుమార్, కావ్యశ్రీ రవికుమార్ అనిత అన్వేష్ శ్రీనిత లతో పాటు గణపురం వాస్తవ్యులు హైదరాబాద్ లో నివాసముంటున్న దూలం తిరుపతి గౌడ్ సంజన, వడ్లకొండ శ్రీకాంత్ గౌడ్, సాత్విక దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. కార్తిక దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

## పశువులు గోశాలకు తరలింపు



ములుగు క్రైమ్, ఆక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం రోజున అధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్సై ములుగు వెంకటేశ్వర రావు, సిబ్బంది ఉదయం 5 గంటల సమయంలో ములుగులో బండారుపల్లి గీ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా టి ఎస్ 30 టి 5371 నెంబర్ గల బొలెరో గూడ్స్ వెహికల్ లో 5ఆవులు 2 ఎద్దులు పశువులు బంధించి ఉన్నాయి. ఈ వాహనంలో డ్రైవర్ తో పాటు పశువులను తరలిస్తున్న వ్యక్తి ని అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పశువులను నిర్బంధంగా తరలిస్తున్న అట్టి ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

లింగాల ఘణపురం, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారంలింగాల గణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ నిర్మాణాలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు.మొత్తం ఎన్ని నిర్మాణాలు ఈ గ్రామంలో జరుగుతున్నాయని,



అవి ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకుని వాటిని కలెక్టర్ పరిశీలించారు.లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేయాలన్నారుదశ లవారీగా నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తూప్రభుత్వం అందించే ఆర్థిక ఆసరాను పొందాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్



రవీందర్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యతను పెంపొందిస్తాయి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

### అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యతను పెంపొందిస్తాయని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారంచెర్లపాలెం గ్రామంలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు జెడ్పి హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖో ఖో, కబడ్డీ వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరిచేలా అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగిన ప్రతిభవంతులు ఎందరో ఉన్నారన్నారు. క్రీడలపై మక్కువ ఉన్న పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వడం, వారికి వేదిక కల్పించడం మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, అని తెలిపారు.క్రీడలు శారీరక దృఢతతో పాటు మానసిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, టీమ్ స్పిరిట్ వంటి విలువలను క్రీడల ద్వారా



అలవర్చుకోవాలని సూచించారు.ఈ క్రీడోత్సవాల నిర్వహణకు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 1,30,000 (ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం మరింత ప్రేరణాత్మకంగా సాగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# 8 జోన్ లు, 31 సెక్టార్లుగా మేడారం మహాజాతర

## 150 కోట్ల సివిల్ నాన్ సివిల్ పనులపై పురోగతిపై సమీక్ష

## 12 వేల పోలీస్ సిబ్బంది నియామకం

## ఆరు లక్షల వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 22 (మేజర్ న్యూస్): మేడారం మహాజాతర ఏర్పాట్ల పై బుధవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ 150 కోట్లు మంజూరు చేయగా అందులో 90 కోట్లు సివిల్ వర్క్స్ కు, 60 కోట్లు నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్-3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది.

ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో 33 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, 92 కోట్లతో ప్రధాన రహదారుల ఏర్పాటు తిరుగుతుందని తెలిపారు. జాతర సమయానికి ముందు, మధ్య, తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. 517 బోరుపాయింట్లు, నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు




ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సిఎండి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమకు శాఖకు సంబంధించిన సమాజాన్ని అందజేశారు.

# కార్తీక మాసోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

## రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: పరమశివునికి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం. పరమశివుని ఆరాధనకు ఈ





మాసం ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, నాయకులు కుమార్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

## న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ అనంతారం మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయుల కీచక పర్వం బయటపడింది. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ బూతు పురాణం మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థినులు ఆరోపించారు. మహబూబాబాద్ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై విద్యార్థులు రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,శివవర్మ లుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. గత నాలుగు నెలల నుండి విద్యార్థినులు ఉపాధ్యాయుల పట్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ విషయం పై జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన స్పందన రాకపోవడంతో బుధవారం విద్యార్థులు ప్రతిఘటించారు. న్యాయం కోసం విద్యార్థుల ఆందో ళనచదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఈ విధంగా ప్రవర్తిస్తే ఏ విధంగా చదువుకోవాలని విద్యార్థికి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు అధిక సంఖ్యలో ధర్నా నిర్వహించి, నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినుల గౌరవం కాపాడాలి, అసభ్య ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి, న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

### డిఎస్ఎఫ్ఐ మద్దతు

విద్యార్థుల పోరాటానికి డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డిఎస్ఎఫ్ఐ) మద్దతు ప్రకటించింది. విద్యార్థుల భద్రత, గౌరవం కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

### విద్యార్థుల డిమాండ్లు

ఘటనపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి,బాధ్యులైన ఉపాధ్యాయులను తక్షణం సస్పెండ్ చేయాలన్నారు.బాధిత విద్యార్థినులకు మానసిక సహాయం, రక్షణ కల్పించాలన్నారు.పాఠశాలల్లో లింగసమానత్వం, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.విద్యార్థుల ఆందోళనతో ఈ ఘటనపై పై ప్రభుత్వ అధికారుల్లో చర్చ మొదలైంది. విద్యార్థినుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ ఐ జిల్లా నాయకులు నందు, సాయినాథ్, అరుణ్, వినయ్, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేందర్ కు అంబేద్కర్ నేషనల్ అవార్డు

### స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్



గణపురం,రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. మండల అంబేద్కర్ యువజన సంఘం లో మండల అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ గత 10 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు ఆశయాలను కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మృతుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అవమానాలను మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలపై ఖండిస్తూ వారికి అండగా నిలబడ్డారని వారి సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన శనిగరపు రాజేందర్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టీసీ క్రాస్ రోడ్ ముషీరాబాద్ హైదరాబాదు లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. అంబేద్కర్ నేషనల్ అవార్డును ఎంపిక చేసిన వారికి సహకరించిన వారికి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం, రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన తేలు రామచందర్ అరుణ దంపతుల కుమారుడైన మల్లికార్జున్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు మన్విక్ తేజ్ జన్మదినం సందర్భంగా బుధవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



కొత్తపల్లిగోరి (రేగొండ), అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల మృతి చెందిన మి త్రుని కుటుంబానికి తోటి స్నేహితులు, గ్రామస్తులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన ఏరుబాటి మల్లాజీ ఇటీవల అకస్మాత్తుగా మృతిచెందగా, మల్లాజీ ఆకస్మిక మరణంతో తీవ్ర విచారం చెందిన చిన్ననాటి స్నేహితులు, క్లాస్మేట్స్, గ్రామ పెద్దలు, యువకులు, కుల సభ్యులు కలిసి హెల్పింగ్ హాండ్ ఫర్ మల్లాజీ పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించారు. గ్రూప్ ద్వారా గ్రామస్తులు, మిత్రులు, ఇతర దాతల సహకారంతో రూ.1 లక్ష సేకరించి, ఆ మొత్తాన్ని మల్లాజీ కుమార్తె పేరుపై పోస్టాఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ (ఎఫ్డీ)గా ఏర్పాటు చేశారు. బుధవారం ఆ ఎఫ్డీ బాండ్ను మల్లాజీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లాజీ కుటుంబ సభ్యులు సాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లాజీ మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభం

### రైతుల వినతి కి స్పందించిన ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రైతులు

మల్హర్, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన పలువురు రైతుల అభ్యర్థన మేరకు స్థానిక ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో తాడిచెర్లలోని ఊర చెరువు కట్టపై రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. గత కొద్ది రోజుల క్రితం తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని తాడిచెర్లలో బొగ్గు నిక్షేపాలు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడంలో గత రెండు రోజుల నుంచి చెరువు కట్ట మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లను తొలగించారు. కట్టపై రోడ్డు వెడల్పుతో పాటు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు పనులు వేగంగా చేపట్టడం పట్ల గ్రామస్తులు, రైతులు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్,సూపర్వైజర్లు బొబ్బిలి నరేష్, నరేశ్ ,నవీన్ తదితరులున్నారు.

# కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

### టిఏజీఎస్ జిల్లా కార్యదర్శి గొంది రాజేష్

గోవిందరావుపేట, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య) : హక్కుల కోసం కొమరం భీమ్ ఉద్యమించాలని జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ పిలుపునిచ్చారు. మండలంలోని పసర గ్రామంలో బుధవారం జరిగిన కొమురం భీం జయంతి సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ నిజాం నవాబ్ కి వ్యతిరేకంగా అడవి బిడ్డల హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేసి నిజాం నవాబ్ నీ ఎదిరించిన ఘనత కొమరం భీం దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జల్, జంగిల్, జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నిజం నవాబ్ భూ ఆక్రమణలకు, దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజానీకాన్నీ చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి నిజాం పై వీరోచిత పోరాటాలు చేసి ఆదివాసీ జాతి కోసం పోరాడారని అన్నారు. భవిష్యత్తులో కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి



కోసం ఆదివాసి ప్రజలంతా ఉద్యమించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. కొమరం భీమ్ పోరాట ప్రాణత్యాగ ఫలితమే ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగ హక్కులు, ఫలాలు అని కొనియాడారు. కొమరం భీమ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండి అయన ఆశయ సాధన కోసం కలిసి పోరాడటమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, ఉపాధ్యక్షులు తోలేం కిష్టయ్య, పూనెం నాగేష్, ఊకె ప్రభాకర్, సహాయ కార్యదర్శులు కుర్సం చిరంజీవి, కోరం చిరంజీవి, అల్లెం అశోక్ మడకం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు రామాంజపురంలో ఉచిత వైద్య శిబిరం

### మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుధవారం రోజున మరి కాల సబ్ సెంటర్ పరిధిలో గల గ్రామాలలో మాతా శిశు సంరక్షణ వైద్య వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో భాగంగా చంటి పిల్ల తల్లులకు తప్పనిసరిగా వ్యాధి నిరోక



టీకాలు వేయించాలం తెలియజేయడం జరిగింది గ్రామాలలో కొత్తూరు. రామాంజపురంలో వైద్య శిబిరం నిర్వర్తించి గర్భవతులను .బాలింత లను పరీక్షించి జరిగింది. పరీక్షించుకున్న వారిలో రక్తపోటు. మధుమేహం వారికి నెలవారి మందులు గర్భవతులకు రక్తహీనత ఉన్నవారికి వైద్యాధికారి మాత్రలు అందజేయడం చేయడం జరిగింది శిబిరంలో పరీక్షించుకున్న వారు 42



గర్భవతులు ఆరు. బాలింతలు నాలుగు. క్షయ వ్యాధిగ్రస్తులు ఒకటి. రక్తపూత సేకరణ రెండు ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు రెండు నెగిటివ్గా నిర్ధారించడం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఇఓ కోటిరెడ్డి. స్టాఫ్ నర్స్ స్వప్న. ఏఎన్ఎం ఆదిలక్ష్మి ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# ధాన్యం కొనుగోలుతో ప్రభుత్వానికి నష్టం





## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:-తెలంగాణలో రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయడంతో 4000 నుండి 5000 కోట్ల వరకు ప్రభుత్వం నష్టపోతుందని అయినా కొనుగోలును కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేసారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఖిలా షాపూర్, మంగలి బండ తండా, జాఫర్ గూడెం, వెల్ది గ్రామాల్లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భం గా కడియం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని అన్నారు. అనేక రాష్ట్రాలలో ధాన్యం కొనుగోలు ప్రభుత్వాలు చేపట్టడం లేదని తెలంగాణలో మాత్రం నష్టాన్ని లెక్కచేయకుండా రైతాంగానికి మేలు జరిగే విధంగా కొనుగోలు చేస్తుందని తిరిగి ప్రభుత్వం నుండి వ్యాపారులు కొనుగోలు చేసేసరికి ప్రభుత్వం నష్టపోతున్నా రైతులకు మేలు జరిగే విధంగా రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. రైతులు కూడా ధాన్యాన్ని తగిన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని సూచించారు. మేల రకం ధాన్యానికి 2389 రూపాయలు, రెండవ రకం ధాన్యానికి 2369 రూపాయల ధరను ప్రభుత్వం నిర్ణయించిందని దీనితోపాటు సన్నాలకు 500 రూపాయల బోనస్ వీటితో పాటే రైతులకు అకౌంట్లో జమ చేస్తుందని ఇది రైతులకు శుభపరిణామమని తెలియజేశారు. రిజర్వాయర్లతోపాటు చెరువులో నుండి ఇవ్వడం జరిగిందని దీనికి తోడు సకాలంలో వర్షాలు కురిసాయని రానున్న రోజుల్లో కూడా గోదావరి జలాలతో ప్రతి పంటకు నిరంధిస్తామని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల కార్యాలయ సముదాయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను గృహప్రవేశం చేశారు. మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పడిన వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, డిఆర్డిఏ పిడి వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, ఏడి వసంత సుగుణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు లింగాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాష్మియా, తోటకూరి రమేష్, పర్శ సిద్దేశ్, లోన శ్రవణ్ కుమార్, గాదె మహేందర్ రెడ్డి, హుస్సేన్ నాయక్, కావటి భాస్కర్, ఈశ్వరయ్య, చెంచు రమేష్, కడారి చిన్న నగేష్, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం రామప్ప

## ఉత్తరప్రదేశ్-పంజాబ్ రాష్ట్రాల ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్స్

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగం గా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు ములుగు జిల్లా వెంకటాపురం పాలంపేటలో గల రామప్ప దేవాలయాన్ని బుధవారం సందర్శించి శ్రీరామలింగేశ్వర స్వామి







వారిని దర్శించుకోగా పూజారులు వారిచే రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా గైడ్ విజయ్ కుమార్ ద్వారా రామప్ప చరిత్ర గూర్చి వివరంగా తెలుసు కున్నారు. అనంతరం ఇరు రాష్ట్రాల ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్స్ మాట్లాడుతూ. చారిత్రక, సంస్కృతి, సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు అలనాటి శిల్ప కళా కారులు నిర్మించారని అన్నారు. ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గుర్తింపు దక్కడం ఆనందించ దగ్గ విషయం అన్నారు. రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని, సంస్కృతి, సంప్ర దాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం,ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఈ రామప్ప దేవాలయంలోని పరిసరాల్లో ఇమిడి ఉన్నాయని అన్నారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందేనని కొనియాడారు.రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు. అనంతరంరామప్ప సరస్సులోని బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను వారు ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ లు సదానందం , భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్ ,భాస్కర్ వెంకటాపూర్ సబ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### పోలీస్ జాగృతి కార్యక్రమాలతో

# ప్రజల్లో చైతన్యం రావాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్: పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్భంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూడ నమ్మకాలు, షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని తెలిపారు. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళిక ను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హోంగారడ్స్ పాల్గొన్నారు.

# బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం**


**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**







లింగాల ఘ న పూర్, అక్టోబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: వచ్చే నెల లో జరగనున్న లింగాల ఘనపూర్ మండలం జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని చేపట్టాలిసిన ఏర్పాట్ల పైన బుధవారం వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీ నుండి 17 న జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చే నెల 10 వ తేదీన జరిగే స్వామి కల్యాణనికి అన్ని శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలన్నారు.గుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు,రెండు గుండాల వద్ద ఫెన్సింగ్,గ్రామం నుండి ఆలయానికి వచ్చేందుకు సీసీ రోడ్, కల్యాణ మండపం వద్ద పిచ్చి చెట్లను తొలగింపు,ల్యాండ్ లేవలింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారుల సహకారం తో స్వామి నిత్య కైంకార్యానికి పూల తోట ఏర్పాటు చేయాలని, ఆలయ సమీపం అంత నీట్ గా చేసి నీడ ను ఇచ్చే చెట్ల ను నాటి పచ్చదనం తో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారేలా చేయాలన్నారు. సెంట్రల్ లైటింగ్,రెడీ మెడ్ గా రెండుటాయిలెట్స్ లను అందుబాటులో పెట్టాలన్నారు. శానిటేషన్ పక్కాగా జరగాలని, 24 గంటలు తాగు నీరు, విద్యుత్, మెడికల్ క్యాంపు, పోలీస్ భద్రత ఉండాలన్నారు.నవంబర్ 3 వ తేదీ వరకు అన్ని పనులు పూర్తిచేయాలని తెలిపారు. ముమ్ముందుజీడికల్ దేవస్థానం కి సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేసి శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యం కుడా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.ప్రత్యేక దృష్టి తో ఈసారి కూడా అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగామ ఆర్డీవో గోపీరామ్ ని స్పెషల్ అధికారి గా నియమించామని తెలిపారు.కంట్రోల్ రూమ్ రూమును కూడా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.సీసీ రోడ్, మెట్లు, బుష్ క్లియరెన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.శానిటేషన్ వర్కర్స్ ను ఎక్కువ మందిని కేటాయించి ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని డిపిఓ ని ఆదేశించారు శాశ్వతం గా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కి కుడా చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ సిబ్బంది, మెడిసన్స్, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి తెలిపారు. ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని,ఎక్కువ బస్ లు తిరిగేలా ఆర్టీసీ అధికారులు చూడాలని,గత జాతర సందర్భంగా శాశ్వతంగా ట్రాన్స్ఫర్మ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రోటోకాల్ సమస్య లు రాకుండా, చైన్ స్నాచింగ్ జరగకుండా చూడాలన్నారు.క్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి 3 సార్లు టెస్ట్ చేస్తూ తాగు నీరు ఎలాంటి కలుషితం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో డీసీపీ రాజా మహేందర్ నాయక్, ఆర్డీ వో గోపిరామ్, డిపిఓ స్వరూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, డైరెక్టర్ లు, విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను అమ్మితే ఊరుకోం

**కుడా వేలాన్ని అడ్డుకుంటాం**

**బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి**



హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆదాయం కోసం విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో గల 2.27 ఎకరాల (12,957 చదరపు గజాల) ప్రభుత్వ భూమిని బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించాలని చూడటం దారుణమని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ ఖజానాను నింపుకోవడం కోసం ఉన్న భూములను అమ్ముకోవడం తగదని, ఇది ప్రజా ఆస్తిని దోచుకోవడమే అన్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవడానికి వేరే వనరులను అన్వేషించాలి కాని భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన భూములను అమ్మివేయడం బాధ్యతారాహిత్యం,' అని పేర్కొన్నారు.'ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తుందని , 'కూడా' ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ వేలంపాటను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వమన్నారు. బిజెపి శ్రేణులతో కలిసి ఈ వేలాన్ని అడ్డుకుని తీరుతామని రావు పద్మ రెడ్డి హెచ్చరించారు.ప్రజల ఆస్తిని కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని, తక్షణమే ఈ వేలం నిర్ణయాన్ని 'కూడా' అధికారులు, ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# న్యాయవాది మృతి పట్ల బార్ సంతాపం






వరంగల్ లీగల్ 22 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): న్యాయవాది సుంకనపల్లి సూర్యప్రకాశ్ అకాల మరణం పట్లవరంగల్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్లు బుధవారం సంయుక్తంగా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశాయి.తొలుత హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జిల్లా ప్రభుత్వ న్యాయవాది కె నర్సింహా రావు సంతాప సందేశం చదివి వినిపించగా హనుమకొండ ,వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు పట్టాభి రామారావు , నిర్మలా గీతాంబ న్యాయవాది మరణం పట్ల సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా న్యాయవాద సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం సమావేశ మందిరం సర్దార్ వల్లభాయ్ పటేల్ హాలులో సంతాప సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ , హనుమకొండ బార్ అధ్యక్షులు వలుస సుధీర్ , పులి సత్యనారాయణ మాట్లాడుతూసూర్యప్రకాశ్ మాటల్లో ఎప్పుడూ ఓ సహృదయత ఉండేదని, సహచర న్యాయవాదులతో ఆత్మీయతతో కూడిన ప్రవర్తన, యువ న్యాయవాదులకు ప్రోత్సాహ మార్గదర్శనం, క్లయింట్ల పట్ల నిబద్ధత ఇవన్నీ ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే లక్షణాలని న్యాయవృత్తిలో నిబద్ధత, నిజాయితీ, వినయం, సేవా తత్వానికి ప్రతీక అంటూ ఆయన చదరంగం క్రీడలో ఆసక్తి కనబరిచేవారని, సహన్యాయవాదులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు.సూర్యప్రకాశ్ తో సాహచర్యం కలిగిన న్యాయవాదులు మాట్లాడుతూ సూర్యప్రకాశ్ పోలీస్ శాఖలో సూపరింటెండెంట్ గా విశేష సేవలు అందించి, తన జీవితంలోని మరొక అధ్యాయంగా న్యాయ వృత్తిని ఎంచుకున్నారని, పోలీస్ శాఖలో పనిచేసిన అనుభవం ఆయనకు న్యాయవ్యవస్థపై ఉన్న అవగాహనను మరింత విస్తరించిందని,న్యాయవాద వృత్తి స్వీకరించిన క్రమంలో కూడా ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, వినయం అనే విలువలను ఎప్పటికీ విడిచి పెట్టలేదని, స్నేహశీలతతో పాటు సామాజిక చైతన్యాన్ని కూడా ప్రతిబింబించారని, ఆయన మరణం బార్ వర్గాలకు తీరని లోటుగా అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కొత్త రవి, డి రామకాంత్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్ , కోశాధికారులు సాంబశివరావు, సిరుమల్ల అరుణ , బార్ కౌన్సిల్ మెంబర్ బైరపాక జయాకర్ , సీనియర్ న్యాయవాదులు సహోదర్ రెడ్డి,అంబరీశ్ , బత్తినిరమేష్ , రామనాథం, నల్ల మహాత్మ ,పాము రమేష్, నీల శ్రీధర్ రావు తదితర న్యాయవాదులు మృతి చెందిన న్యాయవాదికి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాల మౌనం పాటించారు.ఈ క్రమంలో మృతిచెందిన న్యాయవాదికి సంతాప సూచకంగా న్యాయవాదులు బుధవారం స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉన్నారు.



# విద్యుత్ చౌర్యం పై ఉదాసీనత..?



మల్హర్, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు యజమాని గత మూడేళ్లకు పైగా వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు ను కమర్షియల్ అవసరాలకు వాడుకుంటున్న పరిస్థితి పై సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్థానిక విద్యుత్ అధికారులు కేవలం విద్యుత్ వైర్లు కట్ చేసి తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం వెనుక మతలబు ఏంటో అని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. మామూలు ప్రజలు డొమెస్టిక్ పర్పస్ లో వాడుకుంటే విద్యుత్ నియంత్రణ అధికారులు లక్షల్లో జరిమానా విధించి కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తారు. కానీ ఇక్కడ ఓ పెట్రోల్ బంకు యజమాని మూడేళ్లకు పైగా అక్రమంగా అగ్రికల్చర్ అవసరాలకు వినియోగించే బోరు

**మూడేళ్లుగా చేస్తున్న విద్యుత్ చౌర్యం పై తూతూ మంత్రంగా చర్యలు**

**కానరాని విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు..?**

**వ్యవసాయ బోర్ ను కమర్షియల్ గా వాడుకున్న చర్యలు శూన్యం**

**మామూళ్లే కారణం అంటూ స్థానికంగా ఆరోపణల వెల్లువ..?**

మోటార్ ను వాడుతు ప్రత్యేకంగా నిటి కొలాయి నిర్మాణంలోకి నీటిని లిఫ్ట్ చేసి ఏం ఎరగనట్టు సింగిల్ ఫేస్ మోటార్ ద్వార కమర్షియల్ కు వాడుకున్న యజమాని పై విద్యుత్ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం వెనుక దాగి ఉన్న అసలు మతలబు ఎంటన్నది అంతుచిక్కని రహస్యంగా మారింది. ఈ విషయం పై అధికారులను అడిగితే జరిమానా తాము వేయలేమని అది విజిలెన్స్ అధికారుల పరిధి అని దాటవేయడం కొసమెరుపు. అసలు సంవత్సరాల తరబడి అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇటు విద్యుత్ విజిలెన్స్ అధికారులు సైతం నిద్రావస్థలో మూలగడం, మామూలు ప్రజలపై మాత్రం పెద్ద పెనాల్టీ లు వేస్తు ఇబ్బందులకు గురి చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో సామాన్య ప్రజలకు అంతు చిక్కని రహస్యంగా మారింది. ఈ విషయం పై స్థానిక ప్రజల్లో పెను ఆనుమానాలకు తావుతీస్తుంది. అసలు విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఉన్నట్లు లేనట్లా, ఇటు విజిలెన్స్ అధికారులు విద్యుత్ చౌర్యం పై చర్యలు తీసుకోకుంటే స్థానిక అధికారులు విద్యుత్ చౌర్యం పై కరుణ, జాలీ చూపడమేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏదేమైనా ఈ వ్యవహారం పై విజిలెన్స్ అధికారులు విచారణ చేపడితే అక్రమ విద్యుత్ చౌర్యం అసలు బాగోతం బట్ట బయలు కానుంది.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**దాతల సహాయం మరువలేనిది**



కన్నాయిగూడెం, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : ఆపద అంటే చాలు సహాయం చేయడంలో ముప్పనపల్లి సహాయనిధి సభ్యులు ముందుం టున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన ఇటుకల యశోద (36సం). గత వారం రోజుల నుంచి జ్వరం రావడంతో స్థానికంగా వైద్యం చేపించుకున్నా కూడా తక్కువ కాకపోవడంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో కుటుంబం సభ్యులు జాయిన్ చేయడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం లివర్ ఇన్ఫెక్షన్ మరియు పేగులకు పుండు అయిందని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం 2లక్షల వరకు డబ్బులు ఖర్చు అవుతాయని హాస్పిటల్ సిబ్బంది తెలపడం జరిగింది. యశోదకు ఇద్దరు అబ్బాయిలు మరియు ఒక అమ్మాయి, అందుకో ఒక అబ్బాయికి అంగవైకల్యం ముగ్గురు చిన్న పిల్లలే కావడం అందులో యశోద కూలీ పని చేస్తే వచ్చిన డబ్బులతో కుటుంబంను పోషిస్తుంది. కూలీ పని చేసుకునే కుటుంబం కావడం హాస్పిటల్ ఖర్చుల కు దాతలు సహాయం చేయాలని ఆ చిన్న పిల్లలు దీన స్థితిలో మా అమ్మ ప్రాణాలను కాపాడా లని సోషల్ మీడియా ద్వారా వేడుకోవడం జరిగింది. దీంతో స్పందించిన ముప్పనపల్లి సహాయనిధి వాట్సాప్ గ్రూప్ అధ్యక్షులు అబ్బు సతీష్ సహాయనిధి సభ్యులకు పరిస్థితి వివరించి సహాయం కోరడంతో స్పందిం చిన సభ్యుల సహాయంతో వచ్చిన 10వేల రూపాయలను యశోద పిల్లలకు అందించి వారికి ధైర్యాన్ని ఇచ్చి యశోదను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం సహాయనిధి సభ్యులు యం.డి. ఫైజోద్దీన్ పాల్గొన్నారు

## మతి భ్రమించి మాట్లాడుతున్న రాజయ్య

**కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈ మధ్య మతి భ్రమించి మాట్లాడుతున్నడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి విమర్శించారు. బుధవా రం విలేఖర్లతో శిరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విషయా నికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేరు జోడించి ఆయనపై అసత్యపు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడని మండిపడ్డారు. రాజయ్య హయాంలో నియోజకవర్గంలో కోలాటాలు తప్ప అభివృద్ధి ఏమి జరగలేదని ఆరోపించారు. కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రాబోయే రోజుల్లో వాళ్లకు పుట్టగతులు ఉండవని తెలుసుకొని రాజయ్య అభద్రత భావంతో మాట్లాడుతున్నాడ ని ఎద్దేవా చేశారు.అభివృద్ధికి మారుపేరు కడియం శ్రీహరి అని ఆయనపై అక్కసుతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.నియోజకవర్గ ప్రజలు రాజయ్యను ఎప్పుడో మరిచిపోయారని తన ఉనికిని కాపాడుకోడానికి మాటి మాటికి ప్రెస్ మీట్లు పెట్టి కడియం ను విమర్శిస్తున్నాడని పేర్కొన్నారు. ఆయన తన వైఖరిమార్చుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని ఖబడ్దార్ రాజయ్య అని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఇప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ బాస్కుల కిరణ్, నాయకులు మంద రాజు,మందపురం అనిల్ గౌడ్,వంగ పండ్ల మహేందర్,అంజయ్య,జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయల పై దాడులు అనైతికం

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య**



ములుగు క్రైమ్, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య ): మడికొండలోని నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నా మని పత్రికకార్యా లయాలపై దాడులు చేయడం అనైతికమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ రాజకీయ పార్టీల, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియా, పత్రిక విలేకరులపై బెదిరింపులకు దిగటం సరియైనవి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేఛ్ఛ పత్రికలకు ఉంటుందని, పత్రికల్లో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటిని ఖండిస్తూ వివరణలు ఇవ్వాలే తప్ప , బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగడం అప్రజస్వామికమన్నారు. పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పత్తి రైతులు కిసాన్ యాప్ లో**

## స్లాట్ నమోదు చేసుకోవాలి

వర్ధన్నపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహిస్తున్న సిసిఐకి పత్తి పంటను విక్రయించవలసిన రైతులు కిసాన్ యాప్ లో స్లాట్ నమోదు చేసుకోవాలని వర్ధన్నపేట క్లస్టర్ మౌనిక బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి రైతులు ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సీసీఐకి విక్రయించే ప్రతి రైతు మొదటగా కిసాన్ యాప్ లో స్లాట్ నమోదు చేసుకొని ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్ ను తమ వెంట తీసుకెళ్లడంతో పాటుగా బ్యాంకు ఖాతా పాసుబుక్ జిరాక్స్ కాపీ పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీని తమ వెంట తప్పనిసరిగా తీసుకెళ్లాలని కోరారు. పత్తి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సిసిఐ కి పత్తిని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని ఏఈఓ మౌనిక కోరారు.

# చిన్నారులకు టీకాలు వేయించాలి



గీసుగొండ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు సూచించారు.బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని దర్మారం సబ్ సెంటర్ తో పాటు యుపిహెచ్సి కాశీబుగ్గ లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్స్ ను పర్యవేక్షించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా చూడాలని కోరారు.ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండి తమ బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ను తమ పిల్లలకు ఇప్పించాలని అన్నారు. అదేవిధంగా

**గర్భిణీ స్త్రీలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి**

**కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలి**

**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**

**జిల్లా వైద్యాధికారి - డాక్టర్ బి.సాంబశివరావు**

వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని,కాచి చల్లార్చిన నీటిని తాగాలని,నిలువ ఉంచిన ఆహారం కాకుండా వేడి ఆహారాన్ని భుజించాలని తద్వారా అంటువ్యాధులు,కీటక జనిత వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు.గర్భిణీ స్త్రీలు,పిల్లలు తగు పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కోరారు.ఆరోగ్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యాధికారులు,సిబ్బంది అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయుటకు పనిచేయాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్,వైద్య సిబ్బంది కిరణ్ కుమార్, సదానందం,స్థానిక ఏఎన్ఎం కళావతి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వవిద్యాలయం వారు అందించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోతెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయభాస్కర్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి వి రాజ్ కుమార్, శ్రీమతి బి సౌందర్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అందించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం లో భాగంగా వరిలో వరంగల్- 962 రకాన్ని సందర్శించడం జరిగింది. ముఖ్యంగా వరి కంకి పాలు పోసుకోవడం అలాగే గింజ నిండే దశలో ఉంది. వరి లో కంకి నల్లి మరియు గింజ మచ్చ తెగులు గమనించడం జరిగింది. దీని నివారణకు డాక్టర్ ఏ. విజయ భాస్కర్ స్ట్రీరోమెసిఫిన్ 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి మరియు ప్రొపికోనజోల్ 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే మిరప శాఖీయ దశలో ఉంది. మిరపలో వేరు కుళ్ళు తెగులు ,ఆకు ముడత ప్రధానమైన సమస్యలుగా గమనించడం జరిగింది. వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటిని కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలి. ఆకు ముడత నివారణకు తెల్ల దోమలను అరికట్టడానికి ఎకరాకు 15 నుండి 20 పసుపు రంగు జిగురు అట్టలను, అలాగే తామర పురుగుల నుంచి కాపాడుకోవడానికి 20 నుండి 30 నీలం రంగు జిగురు అట్టలను పొలమంతటా అమర్చుకోవాలి. అదేవిధంగా రసం పీల్చే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి. లీ. ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏవో నవీన్ ఏఈఓ శ్యాం రైతులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ లేకుండా నేరుగా పత్తి కొనుగోల్లు ఉండవు ఏవో పరమేశ్వర్



ములుగు టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మండలంలోని రైతులు క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా పంటల వివరాలు నమోదు చేసు కోవాలని, స్లాట్ బుకింగ్ లేకుండా పత్తికొనుగోలు చేపట్టరని మండల వ్యవసాయ అధికారి ఆర్.రమేశ్వర్ అన్నారు. ఈమేరకు ప్రకటన విడుదల చేశారు. రైతులు తాము వేసిన పత్తి, వరి, మొక్కజొన్న, మిరప, ఇతర పంటల వివరాలను ఏఈఓలకు తెలపాలని సూచించారు. ఇప్పటికే వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. వివరాలు తెలపకుంటే పంటలు విక్రయించు కునేటప్పుడు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పత్తి కొనుగోలులో భాగంగా ఈ సీజన్ నుంచి ప్రారంభం అయ్యే కాపాస్ కిసాన్ యాప్ లో రైతులందరూ తమ ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. లేనట్లయితే డైరెక్ట్ గా సీసీఐ పత్తి కొనుగోలు చేయదన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్లు తప్పుగా ఉన్నా, లేక వినియోగంలో లేని నంబర్లు ఉన్నా ఏఈవోలను కలిసి మార్చు కోవచ్చన్నారు. పంటలు సాగు చేసే రైతులు సంబంధిత ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్, భూమికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అదేవిధంగా కౌలు రౌతులు సైతం యజమానుల నుంచి సంబంధిత కౌలు పత్రం తీసుకొని ఏఈవోకు సమర్పించాలన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి



### తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు

### బాధిత రైతులతో కలిసి తాసిల్దార్ కు వినతిపత్రం

గోవిందరావుపేట, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి గ్రామంలో 124/1/ఎ గల ప్రభుత్వ భూమిలో కొంతమంది భూ ఆక్రమణ దారులు 50 ఎకరాలు అక్రమంగా స్వాధీనం చేసుకుని కబ్జా చేసుకోవడం జరిగిందని సిపిఎం నేతలు ఆరోపించారు. ఈ భూమి పై అనేకమంది పేద ప్రజలు 1966 నుండి కాస్తులో ఉన్నప్పటికీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని భూమ్మీదకి రానివ్వకుండా భూకబ్జాకీ పాల్పడడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఇద్దరు వ్యక్తులు 50 ఎకరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ప్రభుత్వ భూమిలో ఆ ప్రాంతంలో అనేకమంది రైతులు భూకబ్జా కీ పాల్పడడం జరిగింది. ఇట్టి భూములపై విచారణ జరిపించి చల్వాయి గ్రామంలో అట్టి భూములు పేదలకు చెందే విధంగా చేయాలని సిపిఎం పార్టీ తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్థానిక తహసిల్దార్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోనట్టయితే ప్రత్యక్ష పోరాటాలకు దిగి పేద ప్రజలతో భూఆక్రమణ చేస్తామని హెచ్చరించడం జరిగింది. గతంలో ఈ భూమి విషయంలో తగాదా గొడవ అయితే పోలీసు వారు ఎమ్మార్వో కార్యాలయంలో ఇరు పక్షాలను బైండోవర్ చేయడంతో పాటు ఇరు వర్గాలను ఆరు నెలల పాటు భూమి మీదకు వెళ్ళవద్దని, వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

ఈ క్రమంలో గ్రామంలో నిరుపేదలు వివాదాస్పద భూమి మీదకు వెళ్లలేదు, కానీ ధనిక రైతులు మాత్రం దర్జాగా భూమి మీదకు వెళ్లి కాస్తూ చేసుకుంటూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ఇట్టి విషయంపై ధనిక రైతులపై చర్యలు తీసుకోవాలని బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు పొదిల చిట్టిబాబు. మండల కమిటీ సభ్యుడు కన్నోజు సదానందం, మరియు రైతులు వెంకటస్వామి, రమేష్ , నలిని, రజిని, హరీష్ సుభద్ర, అన్నం రెడ్డి రైతులు పాల్గొనడం జరిగింది

# వరి రకము ఎంటి యు1001 లో సమస్యలు



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 22 సూర్య : మెజర్మెంట్స్ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వరి రకము ఎం టి యు1001 లో సమస్యలు ఉన్నాయని కొంతమంది రైతులు స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు బుధవారంమండల వ్యవసాయ అధికారి నవీన్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ,వరంగల్ శాస్త్రవేత్తలు కలిసి వెంకటాపురం మండలం బెస్త గూడెం , నూగురు గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులు దగ్గర నుండి వారు వాడిన ఎరువులు పురుగు మందులు మొదలైన పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగింది.దీనిపై అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను త్వరలోనే అందిస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో.మండల వ్యవసాయ అధికారి నవీన్,శాస్త్రవేత్తలు అయిన డాక్టర్ ఏ విజయ్ భాస్కర్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అండ్ హెడ్ .డాక్టర్ రాజకుమార్ డాక్టర్ సౌందర్య , కుమారస్వామి టీ జీ సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ ఏఈఓ శ్యాం కుమార్ రైతులు పాల్గొనడం జరిగింది.వెంకటాపురం మండలం ములుగు జిల్లాలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయభాస్కర్ గారు మరియు శాస్త్రవేత్తలు డాక్టర్ బి వి రాజ్ కుమార్, శ్రీమతి బి సౌందర్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అందించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం లో భాగంగా వరిలో గిఎజె - 962 రకాన్ని సందర్శించడం జరిగింది. ముఖ్యంగా వరి కంకి పాలు పోసుకోవడం అలాగే గింజ నిండే దశలో ఉంది. వరి లో కంకి నల్లి మరియు గింజ మచ్చ తెగులు గమనించడం జరిగింది. దీని నివారణకు డాక్టర్ ఏ. విజయ భాస్కర్ గారు స్ట్రీరోమెసిఫిన్ 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి మరియు ప్రొపికోనజోల్ 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే మిరప శాఖీయ దశలో ఉంది. మిరపలో వేరు కుళ్ళు తెగులు ,ఆకు ముడత ప్రధానమైన సమస్యలుగా గమనించడం జరిగింది. వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటిని కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలి. ఆకు ముడత నివారణకు తెల్ల దోమలను అరికట్టడానికి ఎకరాకు 15 నుండి 20 పసుపు రంగు జిగురు అట్టలను, అలాగే తామర పురుగుల నుంచి కాపాడుకోవడానికి 20 నుండి 30 నీలం రంగు జిగురు అట్టలను పొలమంతటా అమర్చుకోవాలి. అదేవిధంగా రసం పిలిచే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి. లీ. ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.



# కొమరం భీమ్ 125వ జయంతి ఉత్సవ వేడుక

## ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారంవెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి మహిళా నాయకులు జెజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్ష్మి పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ సిద్ధిబోయిన భుజంగరావు కొమరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి,చింత సమ్మయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ మాట్లాడుతూ ఆదివాసి పోరాట యోధుడు,గోండు బొబ్బిలి కొమురం భీం125వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు





మాట్లాడుతూ లంబడాలు మహారాష్ట్రంలో బీసీలుగా చతిస్గడ్ రాష్ట్రంలో ఎస్సీలుగా రాజస్థాన్ లో ఓసిలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఎస్టీలుగా కొనసాగుతారని వారు ప్రశ్నించారు.1976 సంవత్సరం నుండి లంబడాలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్ ,విద్యా, ఉద్యోగ రాజకీయ, సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3 ఏటూరు నాగారం ఐ.టి.డి.ఏ నందు తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగిం చాలని కోరుతూ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు యువతి యువకులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను తొలగింపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి, గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా నాయకులు కుంజ మహేష్ , శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు క్రిష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు ఉండం రాంప్రసాద్, శంకర్,మట్టి రమేష్,ఆదివాసి ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి

### టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు







టేకుమట్ల అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : గ్రామీణ ప్రాంతాలలో నేరాల నియంత్రణకు నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భూపాలపల్లి డి.ఎస్.పి ఏ సంపత్ రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి డి.ఎస్.పి ఏ సంపత్ రావు ఆకస్మిక తనిఖీలలో భాగంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, కేసు సిడి ఫైల్స్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు లోనిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరస్తులతో వ్యవహరించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, అనుమానిత రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, గ్రామాల్లో జరిగే సంఘ విద్రోహ చర్యలను ముందే పసిగట్టి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, సమస్యల పరిష్కారానికి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎస్ ఐ దాసరి సుధాకర్ కు,పోలీస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. టేకుమట్ల చలి వాగు ఇసుక తరలింపు చెక్ పోస్ట్ ను సందర్శించి సంబంధిత వాహనాల రికార్డును ఇసుక పరిమిట్లను పరిశీలించారు. ఇసుక రవాణా లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటావని, ఇసుక రవాణా చేసే వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అనుమతి పత్రాలు లేకుండా రవాణాకు పాల్పడితే అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని భూపాలపల్లి డి.ఎస్.పి ఏ సంపత్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ డి మల్లేష్,టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధి నిరోధక టీకాల వివరాలను యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలి

### ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్

ములుగు క్రైమ్, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా, ములుగు మండలం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యాధి నిరోధక టీకాలను చిన్నపిల్లలకు సకాలంలో ఇవ్వాలని, టీకాల ప్రాముఖ్యతను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, వ్యాధి నిరోధక టీకాల వివరాలను యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని, వ్యాధి నిరోధక టీకాల డ్యులిస్టును టీకాలు ఇచ్చిన అనంతరం ఎం సి హెచ్ పోర్టల్ లో నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు.అనంతరం వైద్య సేవలకై వచ్చిన గర్భిణీల రిపోర్టులను పరిశీలించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో గర్భిణీ స్త్రీలకు, ఏ ఎన్ సి క్లినిక్లు నిర్వహించాలని, అప్పుడు వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను, తల్లిపాల ప్రాముఖ్యతను, పోషకాహార ప్రాముఖ్యతను ,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి వల్ల కలిగే లాభాలను వివరించాలని, ఆరోగ్య కార్యకర్తలకు వివరించారు. వ్యాధి నిరోధక టీకాల డు లిస్టును ఒకరోజు ముందుగానే తయారు చేసుకొని,వ్యాధి టీకాలు ఇచ్చే పిల్లల తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి వ్యాధి టీకాలు ఇప్పించే బాధ్యత ఆశా కార్యకర్తలదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రణధీర్, తల్లి ఆరోగ్యము, పోషకాహార జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ డెమో సంపత్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్, ఆరోగ్య కార్యకర్తలు రమ, లత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీలంతా ఉద్యమించాలి

### ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుల కొప్పుల రవి



తాడ్వాయి అక్టోబర్ 22మేజర్ న్యూస్ సూర్య : కోమరం బీం స్ఫూర్తితో ఆదివాసీలంతా ఉద్యమించాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి డిమాండ్ చేశారు. బుధవారం కొమరం భీం 124వ జయంతి సందర్భంగా మేడారంలోని మ్యూజియంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆదివాసి సంఘాల నాయకులు అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కుమురం భీం ఆశయాలను కొనసాగించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ ప్రాంతంలో జన్మించాడు. గోండు తెగకు చెందిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడారు.జోడేఘాట్ ప్రాంతంలో ఆయన ఉద్యమానికి కేంద్రంగా ఉండేది అతని పోరాటం నిజం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు నాయకుడు స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.పోరాటం లక్ష్యం 1930 కాలంలో హైదరాబాద్ నిజాం పాలన ఉన్న భూస్వాములు బ్రిటిష్ పాలన ను ఎదుర్కొన్న అటవీ హక్కుల భూమి హక్కుల వంటి అనేక సమస్యలను అధ్యయనం చేసి పోరాడిన ధీరుడు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆదివాసి ప్రాంతాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు, విద్యుత్ సోలార్ సౌకర్యం కల్పించి ఆదివాసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఆదివాసుల పైన ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు అన్ని ఆదివాసీల తోటే నింపాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలని లేదంటే రానున్న కాలంలో ఆదివాసీలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామి,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన భోజరావు,కుర్సం రవి,చర్ప దిగంబర్,అరుణ్,రానా రమేష్,అర్జున్ పిరెలా, వినోద్ సొలం లవ కుమార్,నేతాజీ ఆలం శ్రీనివాస్, వట్టం సురేష్, సమ్మారావు,ప్రవీణ్,గొంది సాంబ శివరాజు,తదితరులు పాల్గొన్నారు.

## దొంగ బాబాలను పట్టుకున్న వ్యాపారస్తులు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో దొంగబాబాలు ఒక గాజుల షాపులో డబ్బులు తీసుకుని ఉడాయించే ప్రయత్నం చేయగా వ్యాపారులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన బుధవారం జరిగింది. బాధితురా లు తమ్ముడు దిలీప్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి.స్థానిక ఆయిమాత బ్యాంగిల్ సేల్స్ దుకాణంలో రాజస్థాన్ కు చెందిన నలుగురు నకిలీ బాబాలు శాంతి పూజలు, తాయత్తుల పేరుతో షాపులో ఉన్నటువంటి షాపు యజమానురాలుపై ఒక రకమైన పౌడర్ చల్లి డబ్బులు తీసుకుని ఉడాయించే ప్రయత్నం చేశారు.ఇది గమనించిన ఇరుప్రక్కల దుకాణం దారులు కారులో పారిపోతున్న దొంగ బాబాలను పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్ లో అప్పగించడం జరిగిందని తెలిపాడు. సీఐ వేణు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులను నమ్మరాదని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమానం స్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### మార్కెట్ చైర్పర్సన్ జూకుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో వరలక్ష్మి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి,నియోజకవర్గ అభివృద్ధి కోరికు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు దళారులనఆశ్రయించ కుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య,పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య,మార్కెట్ డైరెక్టర్ బాస్కుల కిరణ్,నాయకులు మందపురం అనిల్,జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి,మందరాజు,వంగపండ్ల మహేందర్,ఏఈవో అఖిల,సీసీ ప్రవీణ్ కుమార్, వివోఎలు లింగనబోయిన శ్రీలక్ష్మి, జయశ్రీ, కృష్ణలీల,కమిటీ సభ్యులు మందపురం సునీత,పల్లె యాకలక్ష్మి,వారాల సునీత, నాయిని రజిత,ఎండి రుక్సానా,స్వరూప రైతులు పాల్గొన్నారు.

# నర్సరీలలోని ప్రతి మొక్కను శ్రద్ధతో సంరక్షించాలి

### ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ బుధవారం వెంకటా పూర్ మండలంలోని 10 గ్రామపంచాయతీ నర్సరీలలోని మొక్కలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పెద్ద మొక్కలు ఎన్ని, చిన్న మొక్కలు ఎన్ని ఉన్నాయి? హోమ్ సీడ్ ఎన్ని ఇచ్చారు, ఎవెన్యూ ప్లాంటేషన్కు ఎన్ని మొక్కలు పెట్టారు అంటూ పంచాయతీ కార్యదర్శులను,ఫీల్ అసిస్టెంట్లను అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ మాట్లాడారు.వెంకటాపూర్,





ఎల్లారెడ్డిపల్లి,నల్ల గుంట,లక్ష్మీదేవి పేట, నరసింగాపూర్,లక్ష్మీపురం, బూరుగు పేట, అడవిరంగాపూర్,మల్లయ్య పల్లి, చక్రవర్తి పల్లి గ్రామాలలోని ప్రతి నర్సరీని పరిశీలించారు. ఈ నర్సరీలలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ తోపాటు వచ్చే సంవత్సరంలో ఏ మొక్కలు పనిచేస్తాయి లేవా అనిపరి శీలించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలందరికీ ఈకేవైసీ చేయించాలని ఫీల్ అసిస్టెంట్లను ఆదేశించారు. వారి వెంట ఏపీవో మాలో రాజు, ఈసీ జనగం సురేష్, టి ఏ సురేష్, ఆయా గ్రామపంచా యతీల సెక్రటరీలు నాగరాజు,రమేష్, ఆయా గ్రామాల ఫీల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలి; డిఈఓ సిద్దార్థ రెడ్డి

### మండల విద్యాశాఖ అధికారిని అభినందించిన డిఈఓ

వాజేడు అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య; మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ.సిద్ధార్థరెడ్డి సందర్శించారు.పాఠశాలలో తరగతి గదులను,బోధనా పద్ధతులు,విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు.తదనంతరం ఎం.పీ.పి ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాధపురం, కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి,పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మరియు ఉపాధ్యాయులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి అనుసరించాలని,ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించాలని,బోధనా అభ్యసన కృత్యాలను అనుసరించి బోధన చేయాలని ఆదేశించారు .పాఠశాలలో మధ్యాహ్న భోజనం





పరిశీలించి,పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి ఉపాధ్యాయులందరూ,మరియు విద్యార్థులందరూ సమయ పాలన పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్. ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు.అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100% నమోదు చేసి ముందంజలో ఉందని మండల విద్యాశాఖాధికారిని అభినందించారు. బడికి రాని పిల్లల జాబితా తయారుచేసి,బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయి పైతరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయకులు పీర్ల కృష్ణబాబు గారు,మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు గారు,స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనందరావు గారు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- బాల్నే వెంకట మల్లయ్య
- కొడకండ్ల మండల కేంద్రంలో కేజీకేఎస్ జిల్లా 3వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



కొడకండ్ల,అక్టోబర్22మేజర్ న్యూస్(సూర్య) : జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు నర్మెట శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదనీ, సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ,ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలనీ, కాటమయ్య సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలనీ, మెడికల్ బోర్డు విదానం తొలగించాలనీ, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలనీ, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలనీ సూచించారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలనీ, ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలనీ లేదా కొనివ్వాలనీ డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలనీ,తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలనీ, నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలనీ, గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలనీ, సూచించారు. అనంతరం నర్మెట శేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలనీ, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలనీ, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పనస చంద్రమౌళి, మండల గౌరవ అధ్యక్షులు జలగం సోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్,గౌడ జన హక్కుల పోరాటం జిల్లా బాధ్యులు నర్మెట శ్రీనివాస్ ,మామిడి మల్లయ్య, పల్లె ఉప్పలయ్య, నర్మెట శ్రీనివాస్ , నర్మెట రాము, బుర్ర వెంకన్న, టిసిఎస్ అధ్యక్షులు నల్ల మాస సమ్మయ్య, బొమ్మగాని వెంకన్న లింగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 22 : తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ బయ్యారం మండలకమిటీ (జాక్) ఆధ్వర్యంలో మండలంలో రామాలయం సెంటర్ కొమరం భీమ్ కు పూలమాలలతో ఘనంగా జయంతిని ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గత 50సంవత్సరాల నుండి ఆదివాసులకు చెంచాల్సిన రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డి దారిన వచ్చిన వారికి దోచిపెట్టడం వల్ల ,నేడు నిజమైన ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని,మా ఊళ్ళో మారాజ్యం అనే నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో 1978 సంవత్సరం తర్వాత దొడ్డిదారిన వచ్చిన వారికి రిజర్వేషన్ కల్పించడంతో ఆదివాసులకు చెందవలసిన పోడు భూముల దొడ్డి దారిన ప్రభుత్వాలు వలస వాదులకు కట్టబెడుతూ ఆదివాసీలను పోడు భూములకు దూరం చేస్తున్న అధికారుల నుండి మన హక్కులను కాపాడుకోవాలంటే మనం ఇప్పుడు ఉద్యమించాల్సిన పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. నవంబర్ 3న ఐటీడీఏ ఏటూరునాగారం జరుగు భహిరంగ సభ కు అధిక సంఖ్యలో ఆదివాసి సమాజం పాల్గొని విజయవంతం చేసి మనకు జరుగుతున్న అన్యాయంపైన గళం వీప్పాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. లేకపోతే మన మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్,కొటెం పుల్లయ్య, పోలేబోయిన రామనర్సయ్య,వట్టం శ్రీను,ఇర్ప రామారావు,వర్స కన్నయ్య, కోరెం జంపన్న,చుంచు ప్రశాంత్,చుంచు నర్సయ్య,కొటెం విజయ్,కొటెం సూర్యనారాయణ, కోటెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,,అక్టోబర్ 22 : మండలంలో ఇర్సులాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ (80) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అదే గ్రామంలో గత నెల రైలు ప్రమాదంలో గాయపడిన కలికినేని సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేష్,మండల ఉపాధ్యక్షులు బానోతు మురళీకృష్ణ,గంగుల సత్యనారాయణ,బానోతు లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న, జర్పుల కవిత శ్రీను,భద్రన్న,గుగులోతు రామకోటి,కీర్తి ఉదయ్,నిలరపు సంపత్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 22 : బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు,రైజింగ్ సన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చెరుకుపల్లి నరేందర్ ఇర్సులాపురం గ్రామంలో గత నెల రైలు ప్రమాదంలో గాయపడిన కలికినేని సంపత్ కుటుంబాన్ని పరామర్శించి తన ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించి ధైర్యాన్ని కల్పించారు. ఏనుగుల ఐలయ్య కుటుంబానికి పరామర్శ ఇర్సులాపురం గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడంతో ఐలయ్య కుటుంబాన్ని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ సన్ ఫౌండేషన్ బయ్యారం మండల అధ్యక్షులు నీలారపు సతీష్, ఉపాధ్యక్షులు రావుల సందీప్,రసమళ్ళ అనిల్,మండ నాగరాజ్,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, ఆకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి



గూడూరు అక్టోబర్ 22 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బేతంచెర్ల జిపిఎస్ పాఠశాలలో బుధవారం రోజున కొమురం భీం 124వ జయంతి ఎన్ ఆర్ శంకరన్ 91వ జయంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న మాట్లాడుతూ కొమురం భీం జిల్లాలో సంకెనపల్లి గ్రామంలో1901 సంవత్సరంలో అక్టోబర్ 22న కొమరం భీమ్ జన్మించాడని ఎస్ ఆర్ శంకరన్ 1934 న అక్టోబర్ 22న తమిళనాడు రాష్ట్రం తంజావూర్ గ్రామంలో జన్మించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చర్ల కాంప్లెక్స్ సిఆర్పి కే జితేందర్ ఉపాధ్యాయులు రేగ సాంబయ్య సుంచ లక్ష్మయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణపై అవగాహన సదస్సు



## - మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు


బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 22 : బయ్యారం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి అజ్మీరా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వరి ధాన్యం సేకరణపై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు నాణ్యత ప్రమాణాల గురించి అవగాహాణ శిక్షణ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల స్పెషల్ ఆఫీసర్ అజ్మీరా శ్రీనివాసరావు , తహసీల్దార్ నాగరాజు వ్యవసాయ అధికారి రాజు హాజరై మాట్లాడుతూ వానాకాలం సీజన్ కి వరి ధాన్యము కొనుగోలు విషయంలో మండల వ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని ఐకేపీ, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పిపిసి సెంటర్ ల ఇన్చార్జిలకు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి,రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు సూచించారు.వరి ఏ గ్రేడ్ రూపాయలు 2389/- ,కామన్ గ్రేడ్ రూ,, 2369/- ప్రభుత్వం మద్దతు ధరలకు కొనుగోలు చేస్తుందని, సన్నాలకు 500/- బోనస్ ఇస్తుందని తెలియజేశారు.అలాగే ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్ లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.అలాగే రైతులకు 17 శాతం తేమ మించకుండా, వరి కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి, ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. వానాకాలం యూరియా పంపిణీ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే.రాజు మండల యూరియా పంపిణీ బృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ దైవదినం,సీఐ రవి కుమార్,సబ్ ఇన్స్పెక్టర్స్ తిరుపతి,మైబుభి,సీఈఓ సురేందర్,ఏపీఎం తిరుమల సింగ్, ఏఇఓ లు ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజాసేవలోకి యువ నాయకుడు

- వారం రోజుల క్రితం సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు
- బుధవారం ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ
- ప్రజాసేవలో నిమగ్నం అవుతున్న యువ నాయకుడు భూక్యా శోభన్ బాబు

ఇనుగుర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు భూక్యా శోభన్ బాబు గ్రామాభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, ఆరోగ్య సేవ వంటి ప్రజాసేవలు చేస్తూ ప్రజల నుండి ఆదరణ పొందుతున్నారు. బుధవారం తను విద్యాభ్యాసం చేసిన ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన కంప్యూటర్ ను బహుకరించారు. అంతేగాక వారం రోజుల క్రితం ఇనుగుర్తి నుండి కట్టుకాలువ తండాకు వెళ్లే మార్గం పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా ఉండడంతో అది గమనించిన ఆయన తన సొంత ఖర్చులతో జెసిబి వాహనాన్ని పెట్టి రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను దగ్గర ఉండి తొలగించి వాహనదారులకు మరియు బాటసారులకు ఇబ్బంది లేకుండా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని,ఇక్కడే విద్యాబుద్ధులు నేర్చుకొని ఈరోజు ఈ స్థాయికి చేరుకోవడానికి ఈ పాఠశాలే కారణం అని ఆయన అన్నారు. ఇప్పుడు అదే పాఠశాలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.కంప్యూటర్ ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యను నేర్చుకొని సాంకేతికంగా ముందుకు సాగాలని కోరారు. అలాగే అందరూ బాగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. అంతేగాక ముందు మరెన్నో ప్రజాసేవ కార్యక్రమాలను చేపడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి,దేవేందర్,మధు,వీరేష్,యాకన్న,రాజు,రంగన్న,లక్ష్మణ్,అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

### - ఇద్దరిపై కేసు నమోదు
### - ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు అక్టోబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) ఆకుతోటసురేష్ (33) అనేవ్యక్తి అవమానం భరించలేక గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది.బుధవారం ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపినవివరాలప్రకారం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట సురేష్ ని అదే గ్రామానికి చెందినపాశం యాకయ్య, పాశం యాదయ్యలు అసభ్యకరమైన పదాలతో దూషించడం వల్ల అవమానం భరించలేక 20వ తేదీన గడ్డి మందు తాగడంతోఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ22వ తేదీనమృతి చెందాడని అన్నారు. మృతుడి తల్లిదండ్రులు ఆకుతోట యాకలక్ష్మి సోమయ్యల ఫిర్యాదు మేరకు ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# రాబోవు ఎన్నికల్లో బిజెపి విజయ ఢంకా మోగిస్తుంది

### - మానుకోట మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్







దంతాలపల్లి, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని మహబూబాద్ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీర సీతారాం నాయక్ అన్నారు.బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు, నరేంద్ర మోడీ నాయకత్వం వైపు చూస్తున్నారని అన్నారు. నిరుపేదలకు నిత్యవసర వస్తువులను జిఎస్టి నుండి తొలగించడం పట్ల ప్రజలు అర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీలని, ఎన్నో అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు నిలదీస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మే విధంగా లేరని పార్టీని పాతాళ లోతుకు ప్రజలు తొక్కేసి అని అన్నారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బీసీలను మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుంది అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఇటీవల కాలంలో మరణించిన బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తూర్పాటి శేఖర్ బిజెపి నియోజకవర్గ నాయకులు దాసరి మురళి, సారెడ్డి రాణి రెడ్డి, రమేష్ ఉప్పలయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీపుల్స్ ఆఫీసర్ ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలు







## మహబూబాబాద్ స్వేరో జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్

దంతాలపల్లి,అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య):జ్ఞానసమాజ నిర్మాణమే ధ్యేయంగా, సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఏర్పాటు ఆద్యుడు, ప్రజల ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను మహబూబాబాద్ స్వేరో జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అణచివేతలకు గురవుతున్న జాతుల అభ్యున్నతిని కాంక్షిస్తూ, ఆ జాతులను జ్ఞానసమాజం వైపు నడిపించేందుకు నిత్యశ్రామికుడు, సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి, ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఈ నెట్వర్కు అంకురార్పణ చేశారు. వేల ఏండ్లుగా పరాజితులుగా, బాధితులుగా మిగిలిపోయిన జాతులను విజయ తీరాల వైపు నడిపించాలనే దృఢ సంకల్పంతో ఈ నెట్వర్క్ ఏర్పడింది. సంక్షేమ గురుకులాల ఏర్పాటుకు కృషి చేసిన దివంగత ఐఏఎస్ అధికారి, ప్రజల మనిషి ఎస్ఆర్ శంకరన్ జయంతి రోజు అక్టోబర్ 22ను స్వేరోస్ డేగా ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్శనాల ఉమేశ్, మిడతపల్లి నగేష్ , మిడతపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు



గూడూరు అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున కొమరం భీం ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సం సురేందర్రావు హాజరై వారు మాట్లాడుతూ కొమరం భీమ్ గోండు బొబ్బిలి ఆదివాసి సమాజానికి హక్కులను సాధించిన మహావీరుడు. జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం సర్కార్ను గడగడలాడించిన వీరుడు వీరుడు అని ఎస్ఆర్ శంకరన్ గిరిజన సమాజానికి పాఠశాలలు గురుకులాలు పాఠశాలలు స్థాపించారని సాంఘిక సంక్షేమ శాఖలో గురుకులాలు తెప్పించి వెనుకబడిన తరగతుల అందరికీ విద్యనందించిన మహానీయుడు ఎస్సార్ శంకరన్ అన్నారు. ఈ సమావేశంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాల వెంకన్న,మండల కార్యదర్శి చుంచ బాలయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కల్తి పాపయ్య, మల్లయ్య, బాల్య, యశోద, స్వరూప, వెంకటేశ్వర్లు ,ప్రవీణ్, సుధాకర్, కృష్ణ, తిరుపతి ,రమేష్ ,మోహన్, సుశీల ,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



చెన్నారావుపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి తో కలిసి పరామర్శించారు. బుధవారం పాపయ్య పేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు తల్లి మేడి లక్ష్మి మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ,సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్,మండల నాయకుడు బొంత శ్రీను, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల రవి, నాయకులు ఉప్పరి వీరస్వామి,భూక్య బాలు,బోడ ధన్సింగ్,మాజీ వార్డు సభ్యుడు మేడి సంతోష్, బాణోత్ సుమన్,హంస వినోద్,కత్తి స్వామి, తాళ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం

**- బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- టీయుడబ్ల్యూ జేయు( ఐజేయు) మండల అధ్యక్షులు యకాంబ్రం**



గూడూరు అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజ్జే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం ఒక ప్రకటనలో తెలిపారు బుధవారం రోజున ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్దతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

# నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై దాడి అమానుషం

**- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ**





హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : నమస్తే దినపత్రిక యూనిట్ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడి యత్నం అమానుషమని టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.వి .రాజు గౌడ్ అంతడుపుల శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలపై వార్తలు రాసే పత్రికలకు వార్తలు వ్రాసే స్వేచ్ఛ ఉంటుందని, వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని వారు అన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్దతి కాదని హితువు పలికారు.దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి టిడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టివి రాజు, అంతడుపుల శ్రీనివాస్ హితువు పలికారు.

# విద్యుత్ స్థంబాల ఏర్పాటు



చెన్నారావుపేట అక్టోబర్ 22 మెజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బుధవారం విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడం జరిగింది.. తండా కి విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు .. ఈ కార్యక్రమంలో భూక్య గోపాల్ నాయక్, పులిశెరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బాధవత్ పెద్ద వీరు ,బాధవత్ వీరు, ముత్యం భద్రయ్య,బాధవత్ బాలు నాయక్, బాధవత్ చందర్, తేజవత్ శివ మల్లు, బాలు,కిషోర్,జేత్రాం, కయాజ్, అశోక్,స్వామి,కరెడ్ల శివ,లావుడ్యా రమేష్,ప్రసాద్,వీరు లచ్చి రాం, రాకేష్,రాజు, విద్యుత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కార్తీక మాసం సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు



కాజీపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) కార్తీకమాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయాల్లో ముఖ్యంగా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా స్వయంగా హనుమంతుల వారు ప్రతిష్టింపజేసిన శ్రీ హరి గల రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయం అర్చకులు మాట్లాడుతూ కాకతీయ సామ్రాజ్యానికి రాజధానియైన వరంగల్ (నాటి ఓరుగల్లు) పట్టణానికి దక్షిణ దిశగా సుమారు 15 కి.మీ. దూరంలో 'కొత్తపల్లి హవేలీ" గ్రామ శివారులో, కొండపర్తి గ్రామానికి 3 కి.మీ. దూరంలో 'పణిగిరి' అని పిలువబడే చిన్నకొండపై వెలసింది ఈ శివలింగం. ఈ 'కొండపర్తి' గ్రామం తెలంగాణా శాసనాల్లో పేర్కొనబడింది. త్రేతాయుగంలో రావణ వధానంతరం తనకు సంక్రమించిన బ్రహ్మాహత్యా పాతకాన్ని పోగొట్టుకోవడం కోసం కులగురువైన వశిష్ఠుని ఆజ్ఞానుసారం 'సేతుబంధన' ప్రదేశంలో శివలింగాన్ని ప్రతిష్ఠించి, అర్చించాలని శ్రీరామచంద్రస్వామి తలచాడు. శ్రీరామకార్య నిర్వహణాధురంధరుడు, స్వామిభక్తి పరాయణుడు, శివాంశ సంభూతుడు, వాయునందనుడైన ఆంజనేయున్ని కైలాసంనుండి ముహూర్తకాలంలో శివలింగాన్ని తేవాల్సిందిగా శ్రీరామచంద్రుడు ఆజ్ఞాపించగా, హనుమ వాయువేగాన వెళ్ళి శివలింగాన్ని తీసుకొనివస్తూ, మార్గమధ్యంలో కాల్యకృత్యాలు తీర్చుకొనడానికి ఈ ఫణిగిరిపై దింపినాడని, తిరిగి వచ్చేసరికి ముహూర్తం సమయం ఆసన్నం కావడం వల్ల లింగం ప్రతిష్ఠితమైందని తెలుస్తున్నది. అట్లు పాతుకొనిపోయిన లింగాన్ని తిరిగి తీసుకు వెళ్ళడానికి చేతులతో పెకలించి, పిడికిలితో గ్రుద్ది, తోకతో జుట్టి, ఎన్ని విధాల ప్రయత్నించినా సాధ్యం కాకపోవడంతో, తిరిగి కైలాసంనుండి మరొక లింగాన్ని తీసుకొని రామేశ్వరానికి వెళ్ళాడు. ముహూర్తాతీత భయంవల్ల సాధ్వీమణి సీతతో 'సైకతలింగాన్ని' నిర్మింపజేసి ప్రతిష్టించాడు శ్రీరాముడు. హనుమ చిన్నబుచ్చుకొనడంతో ఆ లింగాన్ని కూడా ప్రతిష్ఠించి, దానికే ప్రథమ పూజలు జరిగేలా అనుగ్రహించాడు. స్వామి ఇచ్చట ఆంజనేయస్వామి శివలింగాన్ని నెమిశారణ్యం లోని గండకీ నదీతీరంనుండి తెచ్చాడనీ కాశి (వారణాసి) నుండి తెచ్చాడనీ విభిన్న కథనాలు గలవు కాని కైలాసం సాక్షాత్తు శివనిలయం కాబట్టి అదియే ప్రామాణికంగా తీసుకోబడింది. ఇక్కడ ఫణిగిరిందం పై వెలసిన లింగానికి 'శ్రీ రామలింగేశ్వరస్వామి' యని నామకరణం చేసి ఎండవానలకు కాపుగా పెద్ద బండరాలను పైకప్పుగా గోడలుగా ఉంచి వెళ్ళాడట హనుమ. ఈ శివలింగము సుమారు తొమ్మిది అడుగుల చుట్టుకొలత, ఐదు అడుగుల ఎత్తు (పైకి కనబడుతూ) సాలగ్రామం లాగ వెలిగిపోతుండడం విశేషం. నేటికినీ ఈ శివలింగంపైన హనుమ గావించిన పిడికిలి గుద్దులు ప్రస్ఫుటముగా కానవస్తాయి. సుమారు 120 సంలకు పూర్వము రమారమి క్రీ.శ. 1880 సంర కాలంలో కీశే శ్రీ రామిని దొడ్డయ్య గుప్తగారు వ్యవసాయం నిమిత్తం ఇక్కడి భూముల్ని సాగుచేస్తుండగా స్వామివారి అనుగ్రహంవల్ల పొదల్లో ఈ శివలింగం కన్పించగా, దైవజ్ఞుల అనుజ్ఞ ప్రకారం శ్రేష్ఠిగారు ఆలయు నిర్మాణం కావింపజేసి, నిత్య నైవేద్య, అభిషేక, అర్చనాదికాలు నిర్వహింపబడడానికి కారణ భూతులైనారు. నేటికీ ఆ రామిని వంశం వారే ధర్మకర్తలుగా ఉన్నారు. వారి కుమారుడు క్రీశ రామిని మల్లయ్యగుప్త ఆలయ నిర్మాణాన్ని పూర్తిగావించి, విఘ్నేశ్వర, వేరొక శివలింగం, నంది, సార్వీలీదేవి, హన్మంతుని మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠగావించి భక్తుల సౌకర్యార్ధము ఒక ధర్మశాలను నిర్మించారు. వారి కుమారుడు కీశే రామిని రాజమౌళి గుప్త రాబోవు కాలం లో స్వామి వారికి నిత్యధూప, దీప, నైవేద్య, పూజాధిలు నిరాటంకముగా జరుగుట నిమిత్తము శాశ్వత ఏర్పాట్లు చేసినారు. వీరి కాలములోనే సుమారు నలుబది 40) సంవత్సరములు కీశే శ్రీశ్రీశ్రీ అడ్లూరి సాంబమూర్తి స్వాముల వారు స్వామివారిని ఆరాధించి తమ శిష్యులకు గీతోపదేశము, సద్బోధనలు గావించినారు వరంగల్ పట్టణముననున్న మార్వాడి భక్తులు కీశే రాంనారాయణ లాహొటి, కీశే నత్తుమల్ బొహరాగారు చెరొక సత్రము నిర్మాణము గావించినారు. చిరకాలం స్వామివారి లింగాకృత్తి చుట్టూ ఒక భయంకరమైన సర్పం చుట్టుకొని యుండుటవల్ల స్వామి వారికాపేరు (శ్రీ ఫణిగల రామలింగేశ్వరస్వామి) వచ్చినట్లు ప్రతీతి. ఒక సాదుపుంగవుని నిర్దేశం ప్రకారం 'నాగాభరణాన్ని' చేయించి తొడగడం వల్ల ఆ సర్పరాజం అదృశ్యమైపోయిందని, భక్తుల రాకపోకలకు అనువుగా మారినట్లు వినికిడి. అపరశం కరావతారము శ్రీశ్రీశ్రీ జగద్గురువు శ్రీకామకోటి పీఠాధీశ్వర, స్వాములవారు శ్రీఫణిగల రామప్పదేవుని సందర్శించి వారి అమోఘమైన వేదవాక్కులను వినిపించిన మహానీయులు, "నేనుఎన్నో మహాక్షేత్రములను దర్శించినాను, కాని ఇంత గొప్పలింగము నెచటచూడలేదు. యీ లింగదర్శనము కాగానే నాకు ఒకవిధమైన భక్తివిశ్వాసములు యీ రామప్పలింగముపై సంపూర్ణముగ గల్గినవి, ఎందుకనగా త్రేతాయుగమందు అసలిత బ్రహ్మాచారియైన హనుమంతునిచే ప్రతిష్ఠించబడిన యీ మహాలింగమును గొనియాడుట బ్రహ్మాదులుకుకూడ శక్యముగాదని చెప్పవచ్చును", ఆంజనేయ స్వామి, నవవ్యాకరణ పండితుడు భూతభవిష్యద్వర్తమానములు తెలిసిన, సద్భక్తునిచే ప్రతిష్ఠించిన మహాంగమును ద్యానించి, మానసికపూజ చేసుకొనిరి. స్వస్తిశ్రీ తారన నామ సంవత్సర కార్తీక బ పంచమి తేది. 02-12-2004 గురువారము రోజున ఉ గం. 7-05 నిలకు పుష్యమీ నక్షత్రయుక్త వృశ్చిక లగ్నమున లక్ష్మీగణపతి సహిత శివ పంచాయతన నందిస్థంభ మరియు ధ్వజస్థంభ (రాతి) ప్రతిష్ఠ జరుపబడినది. ఇప్పటికీ ఈ క్షేత్రం "ఫణిగల రామప్ప పణికెల రామప్ప" గా వ్యవహరింపబడుతూ భక్తులకు కొంగుబంగారమై యున్నది అని అన్నారు.



## బీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ ఆమోదించేదాకా ఐక్యంగా ఉద్యమించాలి

### - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు స్థానిక సంస్థలలో , విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్ లో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చే వరకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. 18వ తేదీన స్వచ్ఛందంగా సంపూర్ణంగా జరిగిన తెలంగాణ బంద్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీసీల బందుకు మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా పాల్గొన్న పార్టీలకు ప్రజా సంఘాలకు మరియు ఎస్సీ ఎస్టీ అగ్రవర్ణాల పేదలు సైతం బందులో పాల్గొని మనస్ఫూర్తిగా సంఘీభావం ప్రకటించినందుకు వారందరికీ అభినందనలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల పై శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించిన బిజెపి ప్రభుత్వం స్పందించకుండా పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీలకు తీరని ద్రోహం తలపెట్టిందన్నారు. శాసన సభలో బిల్లును బలపరిచిన బిజెపి కేంద్రంలో వ్యతిరేకించటం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని అలాంటివారు బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని హంతకులే సంతాప సభ నిర్వహించినట్టుగా ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు తమ బీసీ వ్యతిరేక వైఖరిని విడనాడ కుంటే బీసీ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు.ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల బీసీ సంఘాల అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి పై ఒత్తిడి పెంచేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.రిజర్వేషన్లు సాధించేదాకా ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు బీసీ హక్కుల సాధన సమితి కార్యాచరణ ప్రణాళిక పొందిస్తుందని వెంకట్రాములు తెలియజేశారు.

## అరుణోదయ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి

### - కార్పొరేటర్లకు వినతి పత్రాలు అందజేసిన కమిటీ సభ్యులు



హనుమకొండ టౌన్, మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా గోపాలపూర్ లోని అరుణోదయ కాలనీలోని పలు సమస్యలు నెలకొని ఉన్నాయని సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించే బాధ్యత కార్పొరేటర్ల మీద ఉందని అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి మధుసూదన్ జాటోత్ రతన్ సింగ్ లు అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ కు అందజేశారు ముఖ్యంగా అరుణోదయ కాలనీ ఒకటిలో అసంపూర్తిగా ఉన్న మట్టి రోడ్డును సిసి రోడ్డుగా మార్చాలని, అదేవిధంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. అరుణోదయ కాలనీలోని పలు వీధుల్లో ఉన్న సమస్యలను డ్రైనేజీ సమస్యలను సిసి రోడ్లను కూడా వారు కార్పొరేటర్ల దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపెడతామని తెలిపారు, ఈ సందర్భంగా నూతన కమిటీని కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పంజాల ప్రతాప్, పోరిక రాజారాము నాయక్, కోశాధికారి ఉప్పల తిరుపతిరెడ్డి, కార్యవర్గమూ డాక్టర్ ముంజం శ్రీనివాస్, నల్ల ఉపేందర్ ,సబ్బాని శ్రీనివాస్ ,తాడికొండ శ్రీనివాస్ ,ధరావత లక్ష్మణ్ నాయక్, శివకుమార్ ,మునిగాల రాజు ,నల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బి ఎమ్ డి)పరీక్షలు



జనగామ టౌన్ అక్టోబర్ 22మేజర్ న్యూస్ సూర్య : జనగామ ఆయుష్మాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హాస్పిటల్ నందు బుధవారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచితంగా సుమారు 100 మందికి ప్రముఖ ఆర్థోపెడిసియన్ డాక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో అవసరార్థులకి ఎముక సాంద్రత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా మన శరీరంలోని ఎముకల యొక్క గట్టితనం మరియు పెలుసుతనం ఒక నిర్ధారణ చేసుకొని దాని ద్వారా ఎముకల యొక్క ఆరోగ్యస్థితి అయిన సాంద్రత మరియు ఘనపరిమాణం తెలుసుకొనుటకు చేసే పరీక్షలు. ఈ పరీక్షలు చేయడం ద్వారా మన శరీరంలోని ఎముకల యొక్క గట్టితనాన్ని పెంచుకోవడానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. తద్వారా మనము ఆరోగ్యకరమైన జీవితాన్ని మెరుగు పరుచుకొవచ్చు అని డాక్టర్ అభిలాష్ తెలిపారు. ఈ శిబిరాన్ని సందర్శించిన అవసరార్థులందరూ ఆయుష్మాన్ హాస్పిటల్ యొక్క సేవలను కొనియాడారు ఇలాంటి ఉచిత శిబిరాలని నిర్వహించి సామాజిక సేవను కూడా అందించి వారి యొక్క సేవ తత్పరతను తెలియజేశారు అని వచ్చిన వారందరూ కొనియాడారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి హాస్పిటల్ యజమాన్యం రమేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవలను మీకు గతంలో కూడా అందించాము ఇకముందు కూడా కొత్త రకమైన సేవలను సాంకేతిక రంగంలో కొత్త కొత్త వినూత్నమైన పరీక్షలు నిలబెడుతున్నాయి అలాంటి వాటిని కూడా మన యొక్క జనగామ నందు జనగామ ప్రజల కోసం అందించుటకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. హాస్పిటల్ యొక్క సేవలను వినియోగించుకున్నందుకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ శిబిరంలో కర్నూల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మరియు డాక్టర్ అభిలాష్ అదేవిధంగా హాస్పిటల్ యొక్క పరివారం పాల్గొన్నారు

# దుర్వాసన వెదజల్లుతున్న చికెన్ సెంటర్లు




## - ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

**నల్లబెల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య :** నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చికెన్ సెంటర్ నిర్వాహకుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చికెన్ సెంటర్ల యజమానుల పోకడలు మితి మీరి పోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ కోళ్లను మూడురోజులకు ఒకసారి దిగుమతులు చేసుకోకుండా దుకాణంలోనే కోళ్లను పెంచడం విడ్డురంగా మారింది. కోళ్లు విడుదల చేసే వ్యర్థాల వలన దుకాణం ముందు నుండి వచ్చే పోయే వాళ్ళకి, పక్కన దుకాణ దారులకు ముక్కు పుటలు అదిరేలా దుర్వాసన వెదజల్లుతుందని చెబుతున్నారు.

**కోళ్ల వ్యర్థాలను ప్రభుత్వ కార్యాలయం ముందు పారబోస్తున్న వ్యాపారులు**

గత కొన్ని రోజులుగా కోళ్ల వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళల్లో చికెన్ సెంటర్ల నిర్వాహకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు ఎస్సారెస్పీ కాలువలో పారబోస్తున్నారు. కార్యాలయానికి వచ్చే వ్యక్తులకు ఆ వ్యర్థాలు భరించలేని దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

**భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం**

ఎస్సారెస్పీ నీటిలో కోళ్ల వ్యర్థాలను పారబోస్తూ ఉండడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు రైతులు అంటున్నారు.

**అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు**

కోళ్ల వ్యర్థాలను చికెన్ సెంటర్ల వ్యాపారస్తులు మండల పరిషత్ కార్యాలయం వద్ద వేస్తున్నారని అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని అన్నారు. అలాగే బస్టాండ్ దారుణంలో దుర్వాసనతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. చికెన్ సెంటర్ల వద్ద నుండి వచ్చే దుర్వాసనతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని. అలాగే తక్షణమే చికెన్ సెంటర్ లను బస్టాండ్ ఆవరణము నుండి తీసివేసి ఇప్పటికైనా కోళ్ల వ్యర్థాలు ఎస్సారెస్పీ కాలువలో మరియు మండల ప్రజా పరిషత్ ఆవరణంలో వెయ్యకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# పాలకుర్తి మండలంలో సోషల్ మీడియా సమీక్షా సమావేశం



పాలకుర్తి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా ఒక ముఖ్యమైన ఆయుధమని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయడం ప్రతి సోషల్ మీడియా కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, వాస్తవాలను స్పష్టంగా వివరించడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంపొందించాలి. తప్పుడు ప్రచారాలను సమర్థంగా ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీ తీరును సజీవంగా చూపించాలి, అని సూచించారు. సమీక్ష సమావేశంలో సోషల్ మీడియా కార్యకలాపాలపై చర్చ జరగడంతో పాటు, భవిష్యత్తు వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఖప్రతి మండలంలో సమన్వయం బలోపేతం చేస్తూ, కార్యకర్తల మధ్య సమాచార పంచుకోవడాన్ని వేగవంతం చేసే నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గజ్జి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా మండల గ్రామ కోఆర్డినేటర్లు, మరియు యువకార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు

**- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**- టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



ఆత్మకూరు అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ యువతకే పెద్దపీట వేస్తుంది పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందని యువత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



పాలకుర్తి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని బమ్మెర పెద్ద తండా,రాఘవపురం మంచుప్పుల, పెద్దతండ గ్రామాల్లో ఐకేపీఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పాలకుర్తి మార్కెట్ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార స్వామి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మంజుల మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదు అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాల,' తేమశాతం కొలిచే పరికరాలు, సక్రమంగా పనిచేయాలి చెల్లింపు సమయానికి జరగాలి సంబంధించిన అధికారులు ఆదేశించారు రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ద్వేయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతాయి రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతారావు, ఏపీఎం చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ లు జలగం నాగభూషణం గుగులోతు వాలు నాయక్, మజ్జిగ శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ సలీం ఎండీ మదర్ మోలుగురి యాకయ్య, గ్రామాల అధ్యక్షులు బత్తిని సురేష్, ముస్కు శ్రీనివాస్, లాకావత్ రవి,జోగు పరశురాములు, సోమ్లా నాయక్, లావుడియా బాలాజీ,వివిధ గ్రామాల ఏ ఈ ఓ లు,జి పి ఏ లు, వ్యవసాయ అధికారులు ఐకేపీ సీసీలు స్థానిక రైతులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ ప్రథమ రాష్ట్ర

# మహాసభలను జయప్రదం చేయండి

### - యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, రాజేష్ నాయక్

హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈనెల 25 ,26 ,27 తేదీలలో నిజామాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభలు విజయవంతం చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాలోతు రాజేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యంగా అవుతుందని, విద్యారంగం అభివృద్ధి కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు, డి ఈ ఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలలో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని తెలిపారు. విద్యార్థులు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని విద్యారంగం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. నిజామాబాద్ పట్టణంలో జరిగే మహాసభలలో విద్యారంగా అభివృద్ధి కొరకు భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహాసభలు విజయవంతం కోసం విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ కృష్ణ, అజయ్ ,రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు





బచ్చన్నపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నల్ల రాజేందర్రెడ్డి మరియు ఈదులకంటి రమేష్ రెడ్డి పాల బిల్లు డబ్బుల కోసం వెళ్లి వస్తుండగా ఆయిల్ ట్యాంకర్ ను ఢీకొన్నారు. ఈ ఘటనలో నల్ల రాజేందర్ రెడ్డి వయసు 23 అక్కడికక్కడే మృతి చెందాగ, మరో యువకుడు ఈదులకంటి రమేష్ వయసు 28 తీవ్ర గాయాలు కాగా వైద్యం నిమిత్తం జనగామ నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ కు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న బచ్చన్నపేట ఎస్సై ఎస్ కే హమీద్ పోలీస్ బృందంతో చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## ఆరోగ్య ఉప కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### - యూఏపి సేషన్ డ్యూస్ లేకుండా వ్యాక్సినేషన్ ఇవ్వాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలకు కూడా విధిగా వ్యాక్సినేషన్ ఇవ్వాలి

### - నీరుకుళ్ళ పెంచికలపేట పెద్దాపురం గ్రామాల ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ సమయంలో ఏఎన్ఎం లకు సూచన

### - జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య







ఆత్మకూరు అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ, పెంచికలపేట, పెద్దాపూర్, ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్స్ లను పరిశీలించారు. మరియు పిల్లలకు యూఏపి సెషన్ డ్యూస్ లేకుండా వాక్సినేషన్ ఇవ్వాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలకు కూడా వ్యాక్సిన్ ఇవ్వాలని ఏఎన్ఎం లకు సూచించారు. సమయపాలన విధిగా పాటించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజమ్మ, హేమలత ,సజీన ,లక్ష్మి, మరియు ఆశలు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుమారుడే లక్ష్యంగా ఆరోపణలు

- రాజకీయంగా ఎదుర్కోలేక దిగజారుడు మాటలు
- ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేకే కుట్రలు
- ఎమ్మెల్యేను ఏం చేయలేక ఆయన కుమారుడుని టార్గెట్ చేయడం చేతగాని తనం
- రూ. 4 లక్షలు తీసుకున్నట్లు ఆధారాలుంటే బయట పెట్టాలి
- సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్

వరంగల్ టౌన్, అక్టోబర్ 22 : వర్ధన్నపేట నియోజకవర్గం లో ప్రజలతో మమేకమౌతూ ప్రజల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ఏ నేతలకు లేని గుర్తింపును ప్రజల నుండి సొంతం చేసుకుంటున్న ప్రజా నాయకుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును లక్ష్యంగా చేసుకుని మీడియా ముసుగులో కొందరు రాజకీయ పార్టీల ప్రతినిధులు చేస్తున్న చిల్లర ప్రచారాన్ని నమ్మేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని సోషల్ మీడియా మాజి రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్అన్నారు. బుధవారం మహేష్ మహేష్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వర్ధన్నపేట నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేఆర్ నాగరాజును గురించి ఒకటి రెండు మీడియా సాధనాలు ప్రతిపక్ష పార్టీలకు కొమ్ముకాసే వారు ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో వ్యతిరేకతను పెంచే ప్రయత్నాలు ఎన్ని చేసినా వారి ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని అన్నారు. కొంతమంది ఎమ్మెల్యేకు ఫోన్ చేసి రికార్డులు చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారు. ఏమైనా ఆధారాలు ఉంటే వారి నివాసం దగ్గరికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని ఫోన్లో రికార్డు చేసి గ్రూపులో పెట్టడం తగదని అన్నారు. గత కొంతకాలంగా ఎమ్మెల్యే నాగరాజు, నాగరాజు కుమారుడిని లక్ష్యంగా చేసుకుని మీడియా , సోషల్ మీడియా ముసుగులో జరుగుతున్న కుట్రలను యావత్తు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికి మీడియా మీద మా ఎమ్మెల్యేకు ఉన్న గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన గౌరవాన్నికి భంగం కలగకుండా ఉండేందుకు కార్యకర్తలు, యువ నేతలంతా ఓపికగా ఉంటున్నారని మహేష్ అన్నారు . నిబద్ధత నిజాయితీ కలిగిన నేత కాబట్టే ఏ వర్గాన్ని కూడా నొప్పించకుండా గత రెండేళ్లుగా ప్రజల్లో మమేకమవుతున్నారని మహేష్ గుర్తు చేశారు.కేవలం ఆయనకు వస్తున్న ఆదరణను దూరం చేయడానికి చేస్తున్న కుట్రలుగానే గత రెండు రోజులుగా పలు మీడియాల్లో వస్తున్న కథనాలను ప్రజలు చూడాల్సిన అవసరం ఉందని ఆన్నారు. వాస్తవాలను అద్దం పట్టి చూపెట్టాలనుకుంటే ఆరోపణలు చేయడం కాకుండా దమ్ముంటే ఆధారాలను బహిర్గతం చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హెచ్చరించారు. లేదంటే చట్ట ప్రకారం వారిపై జరిగే పరిమాణాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మహేష్ అన్నారు.



## పోలీస్ స్మృతిదినాన్ని పురస్కరించుకొని క్యాండిల్ ర్యాలీ

- పాల్గొన్న పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి



పాలకుర్తి అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): పోలీస్ స్మృతిదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మౌనప్రార్థన నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ, "దేశభద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని" పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పాలకుర్తి ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, దేవరుప్పుల ఎస్సై ఊర సుజన్ కుమార్, కానిస్టేబుల్లు వల్లాల రాజ్ కుమార్,సురేష్ యాకయ్య,ప్రశాంత్,రోహిత్ మనోజ్,మనోహర్,సూర్య ప్రకాష్,రవి,మారయ్య వ్యాపారస్తులు, రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు,విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్



పాలకుర్తి, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజా స్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్ లు ఉన్నారు.

## నమస్తే తెలంగాణ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- కొడకండ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్మెట్ట శేఖర్ గౌడ్



కొడకండ్ల,అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో జరుగుతున్న పరిణామాలపై నాలుగవ కన్నుగా వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని కొడకండ్లప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మెట్ట శేఖర్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



పర్వతగిరి (అక్టోబర్ 22 )సూర్యా న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాదారులు ఉపాధి హామీ పనుల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉపాధి హామీ పథకం ద్వారా 90 పని దినాలకు 27,000 ఎస్ బి ఎం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లకు 12000 చెల్లిస్తారని అన్నారు. కూలీల ఈ కేవైసీ రెండు రోజుల్లో చెల్లించాలని సూచించారు.

# బీసీ రిజర్వేషన్ ధర్నాను విజయవంతం చేద్దాం

## - బీసీ,ఎస్సీ,ఎస్టీ జాక్ పిలుపు



వరంగల్ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ,ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కొరకు అక్టోబర్ 24 న హైదరాబాద్ లో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుటకు 24న జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బాలరాజు గౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్క్ వద్ద హైదరాబాద్ లో నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీలందరూ ఐక్యంగా పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచారు. ధర్నా కార్యక్రమంలో భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించనున్నందున బిసి, ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ ఇంచార్జ్ సాయిబాబా, బిసి కుల సంఘాల నాయకులు సురేష్ ముదిరాజ్, మాటేటి బాలకృష్ణ, కిరణ్ కుమార్,రవిరాజ్, మేకల సుమన్, సునీల్, రోడ్డ మురళీకృష్ణ, సిలువేరు మల్లికార్జున్, జన్ను కళ్యాణ్, దామెర శ్రావణ్ పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్



కొడకండ్ల,అక్టోబర్ 22 ,మేజర్ న్యూస్ (సూర్య) : సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు. తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.

# విద్యార్థులకు టై,బెల్టుల బహుకరణ



పాలకుర్తి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం బమ్మెర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు సుమారు 5000 రూపాయల విలువైన టై మరియు బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల మల్లారెడ్డి తన సొంత ఖర్చులతో బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు శుభ్రంగా యూనిఫామ్, షూ, టై లను ధరించి పాఠశాలకు హాజరుకావాలని ,అలాగే ప్రైవేటు విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు , వెంకటేశ్వర్లు, నరసింహస్వామి ,యాకూబ్ పాషా ,స్వామి ,లావణ్య కుమారి , నూర్జహాన్ బేగం పాల్గొన్నారు.

# ఎస్ఐ కరుణాకర్ చేతుల మీదుగా జి మార్ట్ లక్కీడ్రా



ఇనుగుర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): దసరా మరియు దీపావళి పండుగలకు సందర్భంగా జి మార్ట్ లో వెయ్యి రూపాయలకు పైగా వస్తువులను కొనుగోలు చేసిన వారికి ఇచ్చిన లక్కీ డ్రా కూపన్లను బుధవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ జి. కరుణాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా లక్కీ డ్రాను తీశారు. ఇందులో మొదటి బహుమతిగా ఏర్ కూలర్ ను ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పరుపాటి మహబూబ్ రెడ్డి పొందగా, రెండవ బహుమతిగా రైస్ కుక్కర్ ను ఎల్. దేవేందర్, మూడవ బహుమతిగా గ్యాస్ స్టవ్ ను రాజేశ్వరి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిమార్ట్ నిర్వాహకులు గూగులోత్ రమేష్,భూక్య రాజు, జాటోత్ బాలకిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ దృష్టికి తీసుకెళ్లిన మండల కార్యదర్శి



పాలకుర్తి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని పలు సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తెలిపారు.మంగళవారం హైదరాబాదులో సిపిఎం కార్యాలయంలో జాన్ వెస్లీ గారితో సమావేశమై పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు.పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని,నత్త నడకన సాగుతున్న పాలకుర్తి రిజర్వాయర్ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పేరుతో స్మృతి వనం ఏర్పాటు చేయా లన్నారు చేయాలన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని పోస్టుమార్టం గదిని నిర్మాణంలోకి తీసుకురావాలని,పాలకుర్తి కొడకండ్ల రూట్ లో బస్సుల సౌకర్యం పెంచాలని పాలకుర్తి తిరుమలగిరి మరియు పాలకుర్తి సిటీ తొర్రూరు రోడ్లో బస్సుల సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కు సారయ్య వివరించారు.

# వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం



ఇనుగుర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులతో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన విధంగా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ధాన్యం ఆరబెట్టిన తర్వాతనే సెంటర్లకు తీసుకురావాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఇనుగుర్తి తాహసిల్దార్ టీ.తరంగిణి,ఎంపీడీవో పార్థసారథి,వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,ఎస్ఐ జి. కరుణాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,రైస్మిల్లులయజమానులు,ఐకెపి,సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,కార్యదర్శి బొల్లారం సదయ్య.కోశాధికారి బోల్ల అమర్

హనుమకొండ టౌన్, అక్టోబర్ 22 ,మేజర్ న్యూస్ : సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి అమర్‌లు అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.

# ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తాం



భీమదేవరపల్లి, అక్టోబర్ 22(మేజర్ న్యూస్ సూర్య) : భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ మాట్లాడుతూ.. సమాజంలో పెరిగిపోతున్న రోగాలను దృష్టిలో పెట్టుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎస్ఐ రాజు, కాంగ్రెస్ నాయకులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, పోగుల శ్రీకాంత్, రాజిరెడ్డి, నారగోని నరేందర్, తాళ్లపల్లి సదానందం, పచ్చునూరి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.